సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
10 జూన్ సోమవారం, 2024 పేజీలు: 08

# కృష్ణా బోర్డు రాష్ట్రానికి వచ్చేనా?

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఇకనైనా రాష్ట్రానికి తెప్పించాలని కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపి విభజన చట్టం సెక్షన్ 85 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల్లోపు కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలని అన్నారు. 10 ఏళ్ల అయినప్పటికీ కృష్ణా బోర్డు కార్యాలయం రాష్ట్రానికి తరలించకుండా హైదరాబాద్ లో ఉండడం శోచనీయమన్నారు. కృష్ణానది మీద నిర్మితమైన అన్ని సాగునీటి ప్రాజెక్టుల పరిపాలన, నిర్వహణ ఈ బోర్డు పరిధిలోకి వస్తాయన్నారు. మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, టీడీపీ, వైకాపా ప్రభుత్వాల అసమర్ధతకు ఇది మచ్చు తునక అన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాలో కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం సమంజసమన్నారు. దీనికి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు అయ్యేటట్టు చర్యలు చేపట్టాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అన్ని రంగాల్లో రైతన్నకు ప్రయోజనం కల్పించాలి

## కష్టాల నుంచి గట్టు ఎక్కే ఉపాధి చూపాలి - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని రైతు కుటుంబాలు వ్యవసాయం అనుబంధంగా ఉన్న రంగాల్లో అభివృద్ధిచెందేందుకు ప్రణాళికలు రూపొందించాలి. అందుకు అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందించే దిశగా సహకారం అందిస్తేనే రైతులు కష్టాల నుంచి గట్టెక్కుతారు గతంలో కంటే వ్యవసాయ రంగానికి ఎక్కువ నిధులు అందించాలని రైతులు కోరుకుంటున్నారు సామాన్య రైతు కుటుంబాలు ఉన్న పొలంలో ఎంత కష్టపడినా చేతిలో చిల్లిగవ్వ మిగలని పరిస్థితి ఉంది నానాటికి పెరిగిపోతున్న పంట సాగులో పెట్టుబడులు ఖర్చులు వల్ల వ్యవసాయంలో అభివృద్ధి చెందాలంటే కష్టంగా మారుతోంది. పల్లెల్లో పాడి పరిశ్రమతో పాటు గొర్రెలు మేకలు కోళ్ల పెంచడం వంటి వాటిల్లో రైతులకు ప్రోత్సాహం అందించాలి పంట దిగుబడులను నిల్వ ఉంచుకునేందుకు గ్రామాల్లోనే మినీ గోడౌన్ల నిర్మాణం చేసేందుకు రుణం లేని సహాయం అందించాలి. వర్షాలు లేనప్పుడు సాగునీటి కోసం రైతులు అనేక కష్టాలు పడుతున్నారు అందుకోసం పర్మినెంట్ పైపులైన్ల నిర్మాణం 100 శాతం సబ్సిడీతో తుంపర బిందు సేద్యం పరికరాలు అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని ఎన్నో ఏళ్లుగా రైతుల నుంచి డిమాండ్ ఉన్నప్పటికీ ప్రయోజనం కలగడం లేదు ఈ పథకం ద్వారా వ్యవసాయ పనులు లేనప్పుడు కూలీలకు రైతులకు పనులు కల్పిస్తున్నప్పటికీ ఆ నిధులను వ్యవసాయ రంగానికి మళ్లిస్తే మరింత ప్రయోజనం చేకూరుతుందని రైతు సంఘాల నుంచి ఎన్నో ఏళ్లుగా డిమాండ్ ఉన్నప్పటికీ ఆచర ణలో సాధ్యం కావడం లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతులకు మేలు చేకూర్చే పనులు చేపట్టి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయాలని కోరుతున్నారు గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో పాడి పశువులు పెంచుకునే రైతులకు ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులం పేరుతో పశువుల షెడ్లకు నిధులు మంజూరు చేశారు 10 శాతం రైతుల లబ్ధిదారుని వాటగా ఆరు పశువుల నాలుగు పశువుల షెడ్డు నిర్మాణం జరిగాయి ఈ పథకం ద్వారానే పశుగ్రాసం పెంచుకునేందుకు కూడా సహాయం అందించారు అంతేకాకుండా సబ్సిడీపై ట్రాక్టర్లు మంజూరు వ్యవసాయ పనిముట్లను పెద్ద ఎత్తున అందించడం జరిగింది ప్రస్తుతం మరోమారు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపడుతున్న తరుణంలో వ్యవసాయం అనుబంధ రంగాలను అభివృద్ధి పరచాలనిరైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

# వైసీపీ ప్రభుత్వ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతాం

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా కలికిరి గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి,మాజీ ఎమ్మెల్లే చింతల రామచంద్రా రెడ్డి, వారి అనుచరులు చేసిన భూ ఆక్రమణలు,అక్రమ ఇసుక,మట్టి, తరలింపు, అక్రమ రిజిస్ట్రేషన్‌లు,సహజ వనరుల్ని దోచుకొన్న వారు, వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకొంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్లే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఆయన పీలేరు నియోజకవర్గంకలికిరి మండలం ఆయన స్వగ్రామం నగిరిపల్లె లో మీడియా సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పీలేరు శివారుల్లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగులు, కార్మికులు,యువత, ఉపాది కోసం వందల ఎకరాల భూమి పరిశ్రమలు నిర్మించడానికి రైతుల దగ్గర భూములు సేకరించారని, 2019 లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీలేరు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్ని ఎవడబ్బ సొత్తని దొరికిన కాడికి దోచుకొంటున్నారని దుయ్యబట్టారు. సంబంధిత అధికారులతో ఇంక్వైరీ వేపిస్తా అందరికి లాగుతా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూమి ఒక్క జాన కుడా వదలకుండా నూతనంగా ఏర్పడబోయే టీడీపీ ప్రభుత్వ ఆధీనంలో పెట్టి పేదలకు, ప్రభుత్వ అవసరాలకు ఉపయోగ పడేలా చేస్తానని పెద్దఎత్తున ప్రతిపక్ష పార్టీ నాయకులపై విమర్శలు గుప్పించారు.ఈ నెల12న



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం తర్వాత పీలేరు నియోజకవర్గ పరిధిలో జరిగిన అక్రమాల్ని వెలికితీసి అందరిపై చర్యలు తీసుకొంటామని మీడియాకు వివరించారు. పీలేరు నియోజకవర్గంలో టీడీపీ,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, మహిళలు,అనుబంధ సంఘాలు ఎన్నికల్లో సహకరించి ఓట్లు వేసి నియోజక వర్గంలో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపిపారు. మీకు మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కార మార్గం చూపుతామని తెలియజేశారు.

# ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

## ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఏపీలో ప్రజలు కూటమికి అతిపెద్ద విజయాన్ని కట్టబెట్టారన్నారు.చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తారని వెల్లడించారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రాష్ట్ర పునర్నిర్మాణంపై చంద్రబాబు దృష్టి సారిస్తారన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుని 3లో

# నేటి యువత విలియం కేరిని ఆదర్శంగా తీసుకోవాలి

## రెవ డా బిషప్ కె.శామ్యూల్ బాబు



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: నేటి యువత విలియం కేరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వరల్డ్ పీస్ అంబాసిడర్ ఆఫ్ క్రైస్ట్ రెవ బిషప్ డాక్టర్ కె సామ్యూల్ బాబు అన్నారు ఆదివారం విలియం కేరి వర్ధంతి ని పురస్కరించుకుని ఆర్కే నగర్ లోని షాలేము ప్రార్థనా మందిరం లో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విలియం కేరి ఆగస్టు 17 1761ఇంగ్లండ్ సమీపంలో ఉన్న ఓ కుగ్రామం లో విలియం కేరి జన్మించారని చెప్పారు 1775 లో భారత దేశానికి క్రైస్తవ మిషనరీగా వచ్చి కలకత్తా వెస్ట్ బెంగాల్ లోని శ్రీరామం పురం గ్రామంలో విలియం కేరి తన ఆద్యాత్మిక మిషనరీ జీవితాన్ని ఆరంభించారని చెప్పారు, ఆయన జీవితం, విశిష్టమైన, సుసంపన్న మందన్నారు 1834 లో జూన్ 9 తేదీన మరణించాడని తెలిపారు కేరి భారత దేశం లోని 45 భాషలను తర్జుమా చేసి బైబిలు గ్రంథాన్ని ముద్రించిన ఘనత విలియం కేరిదే అన్నారు కేరి వృక్ష శాస్త్ర వేత్త గానే గాక వ్యవసాయ రంగంలో కూడా ఘన నీయమైన పేరు ప్రతిష్టలు అర్జించారని చెప్పారు, జియాలజి సొసైటీలో హార్టీ కల్చల్ పాఠశాల స్థాపన కోసం కృషి చేశారని చెప్పారు అంతేకాకుండా దేశంలోని మూఢాచారాలను తొలగించే ప్రయత్నం చేయడమే కాకుండా సతీసహగమనం, శిశువు హత్యలు సాంఘిక దురాచారాలను రూపు మాపిన గొప్ప సంఘసంస్కర్త విలియం కేరి అన్నారు ఆయన అనువాదకుడే కాకుండా భయమెరుగని పత్రికా సంపాదకుని గా ఉంటూ కుష్టు రోగుల వైద్యశాలను స్థాపించాడని అన్నారు భారత దేశం లో మహిళలు చదువుకోవాలనే ఉద్దేశంతో బాలబాలికల పాఠశాల స్థాపన చేశారని తెలిపారు భారత దేశం లో పేదలకు విద్య, వైద్యం అందించి మహనీయునిగా ఖ్యాతి గడించారు చెప్పారు ఇలాంటి మహనీయుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తీసుకుని ఆదిశగా పయనించాలని సూచించారు ఈ కార్యక్రమం లో రెవ కె స్వర్జన్ రత్న కుమార్,రెవ డా బిషప్ కె దానం,కే ఎస్ రాజకుమారి,ప్రణూష స్పందన హెప్సిబా ,వజ్రమ్మ, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లోని కురబలకోట రైల్వే స్టేషన్లో సుమారు 25 సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన శనివారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో వెలుగులోకి వచ్చింది. కదిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ భాష కథనం మేరకు.. అర్ధరాత్రి సమయంలో రైలు కింద పడి కురబలకోట రైల్వే స్టేషన్ నేమ్ బోర్డు సమీపంలో గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్య చేసుకుని చనిపోయి ఉండడాన్ని శనివారం ఉదయం స్థానిక రైల్వే సిబ్బంది గుర్తించి సమాచారం అందించారన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రి లోని మార్చురీకి తరలించినట్లు చెప్పారు. చనిపోయిన వ్యక్తి ఎవరనేది ఇంకా తెలియ రాలేదని వివరాలు తెలిస్తే తన ఫోన్ నెంబర్ 9133109537 కు సమాచారం అందించాలని వారు కోరారు.

# రామోజీ సంస్థల అధినేతకు శ్రద్ధాంజలి



వేంపల్లె మేజర్‌న్యూస్:ప్రముఖ వ్యాపారవేత్త, రామోజీ గ్రూపు సంస్థల అధినేత చెరుకూరు రామోజీరావుకు టిడిపి నేతలు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు ఈనాడు దినపత్రిక స్థాపించి, తెలుగు పత్రిక ప్రపంచంలో నవశకానికి నాంది పలికారన్నారు. ఈనాడు, ఈటీవి మీడియా సంస్థల ద్వారా నిజాలను నిర్భయంగా ప్రచురణ, ప్రసారం చేసి సమాజాన్ని చైతన్య పరిచారన్నారు. సామాన్యులకు చేరువగా సమాచార హక్కు చట్టం, సుజలాం, సుఫలాం అంటూ పరిశుభ్రత కోసం ఊరువాడా చైతన్యం వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగుజాతికి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లాబకష్, నాగభూషణం, ఇలియాస్, సంటెన్న, నగేష్, యాసిన్, గంగాధర్ రెడ్డి, ఫయాజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా శ్రీవారి ప్రసాదాలను అందజేసిన జై భారత్ రెడ్డి



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్: రైల్వే కోడూరు అసెంబ్లీ స్థాయిలో ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి 4838 ఓట్ల మెజార్టీ సాధించినందుకు ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేయాలన్న సంకల్పం తన కృషి ఫలించినందుకు తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో చేసుకున్న మ్రొక్కుబడి చెల్లించి తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధికి పాదయాత్రగా వెళ్లి ప్రసాదాలను తీసుకొని వచ్చి రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలం ఎల్లాయిపల్లి పంచాయతీలో ఉన్న హర హర చిన్మయ ఆశ్రమంలో నిర్వాహకురాలు భారతమ్మ ఆధ్వర్యంలో పాఠశాల ఆశ్రమంలోని విద్యార్థులకు తిరుపతి వెంకటేశ్వరుని ప్రసాదాలను అందజేసి మొక్కుబడిని చెల్లించి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర యువ నాయకులు జై భారత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నరేంద్ర మోడీ ప్రధాని కావాలని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంచి మెజార్టీ సాధించాలని మొక్కుబడి చేసుకోవడం జరిగిందని తాను ప్రచారం నిర్వహించిన రైల్వే కోడూరు నియోజకవర్గంలో 4838 ఓట్ల మెజార్టీ సాధించడం హర్షించదగ్గ విషయం అన్నారు దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తోనే సాధ్యమని మాజీ ముఖ్యమంత్రి మేధావి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కేంద్ర మంత్రి పదవికి అర్హుడు అయినటువంటి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి కేంద్రంలో ఉన్నత పదవులను అందించి అందరు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని జై భారత్ రెడ్డి ఆకాంక్షను తెలియజేశారు

# నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత




బద్వేల్ మేజర్‌న్యూస్ : కాశి నాయన మండలంలోని వరికుంట్ల యానాది కాలనీలో ఉన్న ఒక నిరుపేద కుటుంబానికి వివేకానంద ఫౌండేషన్ సంస్థ అండగా నిలిచింది. వివరాలిలా ఉన్నాయి... కల్లూరి నాగులు(20) అనే అమ్మాయికి బాల్యవివాహం చేయటం వల్ల కుటుంబం మీద అవగాహన లేకపోవడంతో ఐదు మంది పిల్లలకు జన్మనిచ్చింది. భర్త త్రాగుబోతు కావటం వల్ల పిల్లలను పోషించలేక బతుకు భారమై తాను తనువు చాలించింది. ఆమె తల్లి పోలమ్మ అనాథలైన ఆ పిల్లలను పెంచటానికి పడే దీని పరిస్థితిని చూసిన వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి వారికి రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందించి అండగా నిలిచారు. ఆ పిల్లల చదువు బాధ్యతలను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని పిడుగుపల్లె గ్రామంలో రామాలయం నిర్మించి 41రోజులైన సందర్భంగ వైసిపి ముఖ్య నేతలు పలు ప్రజా ప్రతినిధులుఆహ్వానించిన మేరకు విచ్చేసిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ,ఎమ్మెల్యే సుధమ్మ ,నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి వారితోపాటు మండల వైసీపీ నాయకుడు అంకన్న గారి గురివి రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుదర్శన్ , క్లాస్ వన్ కాంట్రాక్టర్ మాజీ సర్పంచ్ బుసి రెడ్డి రాజనారాయణ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు ముత్తుముల రాజారెడ్డి ముత్తుముల రవికుమార్ రెడ్డి నాగిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావుకు నివాళులు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని ప్రింట్ మీడియా అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ తరఫున ఆదివారం ఆర్డీవో కార్యాలయం నుండి పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ వరకు మీడియా మిత్రులు ర్యాలీగా వచ్చి గాంధీ విగ్రహం దగ్గర రామోజీరావుకు అశ్రునివాళి అర్పించారు ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత పత్రిక మీడియా రంగానికి తీరని లోటుని అన్నారు అలాగే సినిమా రంగం పత్రిక రంగంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకై అక్షర రూపంలో గల మెచ్చిన ఎన్నో ఉన్నత ఆశయాలతో పత్రిక రంగంలో తిరుగులేని విజయం సాధించారన్నారు చివరగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అక్షర రూపంలో గల మెత్తిన దర్శనీకుడుని ఆయనను కోల్పోవడం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆయన లోటు తీరనిదని తెలిపారు

## ఎన్డీఏ విజయోత్సవ సంబరాలు



బద్వేలు మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయ డంకా మోగించడంతో బద్వేలులో జిల్లా తెలుగు యువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిద్ధవటం రోడ్ లోని మసీదు రూములలో కేకును కోసి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా దాదన భూపాల్ రెడ్డి హుస్సేన్ పీరా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జహంగీర్ భాష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రజలు వైసిపి అరాచక పాలనకు అంతం పలికారన్నారు విడిపోయిన నవ్యాంధ్రప్రదేశ్ తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకున్నారని 175 సీట్లకు గాను కూటమికి 164 సీట్లు సాధించి పెట్టారన్నారు ప్రజల నమ్మకం మరో ఐదేళ్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాటూరు నరసింహారెడ్డి, బి.కోడూరు టిడిపి నాయకులు షేక్ ముస్తఫా మునిరెడ్డి,కె.వి. సుబ్బారెడ్డి,వడ్లపూడి నాగభూషణం, రమణయ్య,జేటీ చారి పుష్పరాజు,రాజ్ కుమార్, మహబూబ్ బాష పాల్గొన్నారు

## పీలేరులో 78వ ఉరుసు ఉత్సవం పోస్టర్ల ఆవిష్కరణ



పీలేరు మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం నడిబొడ్డులో ఉన్న హజరత్ మహబూబ్ సుబహాని వారి 78వ ఉరుసు ఉత్సవ పోస్టర్ లను కమిటీ సభ్యులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు గంధము , ఉరుసు, ఖావాలి పాట జరుగుతాయని ఉరుసు కమిటీ ఆర్గనైజర్ పెద్ద పీర్ల మోదిన్ సాహెబ్ తెలిపారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో బర్రె మృతి



బద్వేల్ మేజర్‌న్యూస్ : శ్రీ అవధూత కాశినాయన మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన రైతు వెన్నపూస చిన్న గురివిరెడ్డికి చెందిన బర్రె విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు రైతు తెలిపారు.. ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్ఫారం వద్ద సరైన భద్రతా చర్యలు లేకపోవడంతోనే బర్రె మృతి చెందిందన్నారు. ట్రాన్స్ఫారం వద్ద ఉండే తీగలు నేలపై ఉండడం తో ప్రమాదం జరిగిందన్నారు. పొలాల్లో స్తంభాలు వరిగి ఉన్న విద్యుత్ అధికారులకు తెలియజేసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.. బర్రె సుమారు 90 వేల రూపాయలు విలువ చేస్తుందని తెలిపారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరులో ఆదివారం ఎస్ కే ఆర్ హాస్పిటల్స్ లో జరిగిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ వైద్య శిబిరంలో 66 మందికి గుండె జబ్బు ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.మదనపల్లి కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్ ఆర్ భాష ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు.శిబిరానికి హాజరైన వారికి బిపి, షుగర్, లిపిడ్ ప్రొఫైల్, బ్లడ్ కౌంట్స్, 2%ఎ% ఎకో పరీక్షలను ఉచితంగా నిర్వహించి వాటిలోని ఫలితాల ఆధారంగా రోగులకు చికిత్స, మందులు అందించారు.ఉచిత వైద్య శిబిరం నిర్వహణపై రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఆర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ కే యం భాష, వైద్యులు డాక్టర్ ఎస్ కే యం వసీం, డాక్టర్ అస్ఫియా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

మొదటి పేజీ తరువాయి

స్ఫూర్తిగా తీసుకొని తాను పాలన చేస్తానన్నారు.తనకు ఇంతటి గొప్ప విజయాన్ని అందించిన నియోజకవర్గం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని,వారికి నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.మదనపల్లెను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్,మోడెం సిద్ధప్ప,ఎస్.ఏ.మస్తాన్,నాగూర్ వలి,షంషీర్,ముసలికుంట నాగయ్య,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డెప్ప, కొడవలి శివప్రసాద్, కమలామర్రి కృష్ణ, రామ్మూర్తి నాయుడు,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), జి.వి.నాయుడు, బాలమాలి శేఖర్,రాగినేని రఘుపతి,నాయుడు పొదల నరసింహులు,మేకల విజయ్ మోహన్,పూలకుంట్ల హరిబాబు,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధమ్మ, లక్ష్మీదేవి, ఎం.వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ భాస్కరరెడ్డిని కలిసిన వికలాంగుల నెట్ వర్క్ నాయకులు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ లో ఉంటున్న పులివెందుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వైయస్ భాస్కరరెడ్డిని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులు కలిసి, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైయస్ భాస్కర్ రెడ్డి వారితో మాటాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా, వైఎస్ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడు నిరుపేదలకు, వికలాంగులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవాకార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తారని, ఎవరూ అధైర్యపడవద్దని, ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. తనను కలవడానికి హైదరాబాద్ వచ్చిన దివ్యాంగులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి క్షేమసమాచారాలు తెలుసుకున్నారు. అనంతరం దివ్యాంగులు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి ని కలిసి యోగక్షేమాలు విచారించారు. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, లింగాల మండల వికలాంగుల సమాఖ్య కార్యదర్శి కర్ణపాపయ్యపల్లె రామాంజనేయులు, కార్యవర్గ సభ్యులు రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పుత్తా చైతన్య రెడ్డి గెలవడంతో వినాయక గుడిలో 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న టీడీపీ నాయకులు



చెన్నూరు మేజర్ న్యూస్ :కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అత్యధిక భారీ మెజార్టీతో గెలుపొందడంతో చెన్నూరు మండలంలోని ముండ్లపల్లి గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు అల్లాడు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వినాయక గుడిలో ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకోన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ తాటిగొట్ల వెంకటసుబ్బారెడ్డి ( బుజ్జన్న), యూనిటీ ఇన్‌చార్జ్ ముండ్ల శ్రీనివాస్ రెడ్డి,యామల మణికంఠ,మాదిరెడ్డి చరనీస్ రెడ్డి, అబ్దుల్,సుబ్బారెడ్డి బండి,మీగడ శివారెడ్డి,పొట్టిపాటి తిరుపాల్రెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లయ్య,వెంకటయ్య,బుక్కన తిలక్,జంగిటి సుబ్బరాయుడు, టీడీపీ నాయకులు,మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టియు 78 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమంలో ఎస్టీయు పాత్ర ఎనలేనిదని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎస్టీయు 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎస్టీయు జెండా ఆవిష్కరణ గావించిన తదనంతరం కేక్ కట్ చేసి, ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు స్వర్గీయ వీణా విజయరామరాజు, మగ్దూం మొహియుద్దీన్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. తదనంతరం జరిగిన సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి పూర్వమే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన సంఘం ఎస్టీయు అని తెలిపారు.ఎన్నో చారిత్రక ఉద్యమాలకు సారథ్యం వహించి,ముందుండి నడిపించిన సంఘమనీ,ఉపాధ్యాయలోకం ప్రస్తుతం పొందుతున్న సౌలభ్యాల సాధనలో ఎస్టీయు చేసిన కృషి ఎంతైనా కొనియాడదగినదన్నారు. రీగ్రూపింగ్ పేస్కేల్స్, ఇంక్రిమెంట్లు, డిఎ,హెచ్ఆర్ఎ,ఎఎయస్,పదోన్నతుల సాధనలో ఎస్టీయు ముందుండి నడిపిన పోరాటాలతోనే సాధ్యమైందన్నారు.రాష్ట్ర కౌన్సిలర్లు యు.సుబ్రమణ్యం, ఓ.చంద్రహాసరెడ్డిలు మాట్లాడుతూ నూతనంగా కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అభినందనలు తెలియజేశారు. నూతన ప్రభుత్వమైనా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపట్ల దృష్టిసారించాలన్నారు. సిపియస్ రద్దు,117 జివో రద్దు చేయడంతో పాటు, గత పీఆర్సీ




మరియు డిఎ బకాయిలు చెల్లించాలన్నారు. పీఆర్సీ అమలు లోపు మధ్యంతరభృతి ప్రకటించాలన్నారు.యాప్ ల గోల తగ్గించి బోధనకు ఎక్కువ సమయం కేటాయించే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి.రత్నస్వామి, బి.సుబ్బారెడ్డి, బాలరాజు,వాకా చంద్రశేఖర్, కుల్లాయప్ప, జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి, కుల్లాయప్ప, వెంకట రామయ్య, రాజగోపాల్ రెడ్డి,శ్రీనివాసులు, నారాయణరెడ్డి,అబ్దుల్ హుసేన్, శివారెడ్డి, మండల కార్యవర్గసభ్యులు జయరామిరెడ్డి, రవీంద్రబాబు, బాలఓబయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గండి ఆంజనేయ స్వామి శాశ్విత నిత్యాన్నదానానికి రూ.3,00,116 విరాళం



చక్రాయపేట, మేజర్‌న్యూస్ : శాశ్విత నిత్యాన్నదానానికి మూడు లక్షల 116 రూపాయలు చక్రాయిపేట మేజర్ న్యూస్ జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్ర మైన శ్రీ గండి ఆంజనేయ స్వామి శాశ్విత నిత్యాన్నదానానికి బెంగుళూరు వాస్తవ్యులు శ్రీ నాయిని శ్రీనాథ్ రెడ్డి, సతీమణి శ్రీమతి హరిత రెడ్డి వారి కుమారులు హర్షిత్ రెడ్డి హృతిక్ రెడ్డిను నిత్య అన్నదాన పథకానికి సంబంధించి మూడు లక్షల 116 రూపాయలు విరాళంగా అందజేశారు. వీరిని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ముకుంద రెడ్డి వారిని ప్రత్యేక పూజ చేయించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆంజనేయ స్వామి ఫోటోలు వారికి అందజేశారు మీలాంటి దాతలు ఉన్నంతకాలం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు నిత్యం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన కొనియాడారు మీలాంటి భక్తులు ముందుకొచ్చి ఆంజనేయ స్వామికి భక్తులుగా ఉండాలని ఆంజనేయ స్వామి ఆంజనేయస్వామి మీ వెంట వెళ్లవెల్ల ఉంటారని ఆయన కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేసినటువంటి వారిని దేవుడు మిమ్మలను మీ కుటుంబాన్ని వెంట ఉండి నడిపిస్తారని అసిస్టెంట్ కమిషనర్ ముకుంద రెడ్డి తెలిపారు.

# రాష్ట్రంలో నిలకడ లేని ప్రాంతీయ పార్టీలు

## టిడిపి ఒక్కటే నిలదొక్కుకున్నది

పీలేరు మేజర్‌న్యూస్ : ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి 45 సంవత్సరాలు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్వవిఖ్యాత సినీ పరిశ్రమకు ప్రపంచ స్థాయిలో వన్నెతెచ్చిన నందమూరి తారక రామారావు 1980లో పార్టీని పెట్టారు అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో ప్రాంతీయ పార్టీలు వచ్చాయి పోయాయి. 1976 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చంద్రగిరి నుండి నారా చంద్రబాబు నాయుడు పోటీ చేసి గెలిచారు. అతన్ని సినీ పరిశ్రమ శాఖ మంత్రి చేశారు. మాజీ ఎంపీ స్వర్గీయ రామచంద్ర నాయుడు కె.వి పల్లికి చెందిన ఎస్ వి యూనివర్సిటీ లెక్చరర్ స్వర్గీయ నారాయణ నాయుడు ద్వారా రామారావు కుమార్తె భువనేశ్వరితో వివాహం జరిగింది. సినీ పరిశ్రమ శాఖ మంత్రిగా ఉన్న చంద్రబాబుకు మరి ఇద్దరు మంత్రులు మధ్య విభేదాలు రావడంతో చంద్రబాబు నాయుడును మంత్రి పదవి నుండి తొలగించారు. తన అల్లుడిని మంత్రి పదవి నుండి తొలగించినందున కాంగ్రెస్ పార్టీపై రామారావు మండిపడ్డారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రజలకు విసిగిపోయారు, తమ సొంత సంపాదనకే మంత్రులు పరిమితమై రాష్ట్ర అభివృద్ధిని మరిచారు. ఆ సమయంలో రామారావు పార్టీ పెట్టాలని ఆలోచించారు కొంతమంది పెద్దలతో సంప్రదించి పార్టీ పెట్టుటకు తీర్మానించారు రామారావుకు మాజీ మంత్రి స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమనాయుడు, స్వర్గీయ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాదెండ్ల భాస్కరరావు తదితరులు సహకరించారు. పార్టీ పెట్టనున్నామని తెలుసుకున్న రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తిరుపతిలోని తీర్థకట్ట వీధి మూడు రోడ్ల కూడలిలో జరిగిన అశేష జనవాహిని మధ్య రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అని నామకరణం చేశారు. అప్పట్లో జరిగిన ఎన్నికలలో 244 సీట్లు గాను, 210 సీట్లు తెలుగుదేశం పార్టీకి వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కుప్ కూలింది దేశ స్థాయిలో రికార్డు స్థానాలను బద్దలు కొట్టి రామారావు ముఖ్యమంత్రి అయ్యారు, దీనికి ఈనాడు తెలుగు దినపత్రిక సంపాదకులు స్వర్గీయ సిహెచ్ రామోజీరావు సహకరించారు అప్పటినుండి ఇప్పటివరకు ఆ పార్టీ నిలదొక్కుకొని సాగుతున్నది. గత వారంలో రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో 175 స్థానాలకు గాను 164 స్థానాలను కైవసం చేసుకుంది. తరువాత జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి జై ప్రకాష్ నారాయణ తన ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేసి లోక సత్తా పేరుతో పార్టీని పెట్టారు అప్పటిలో జరిగిన ఎన్నికలలో ఆయన తప్ప ఎవరు గెలవలేదు క్రమేపీ ఆ పార్టీ కనుమరుగైనది. 9 సంవత్సరాల మునుపు కాంగ్రెస్ పార్టీ పాలనలో



వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సినీ ప్రముఖుడు మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు అప్పట్లో జరిగిన ఎన్నికలలో ఆ పార్టీకు 18 స్థానాలు వచ్చాయి రాజశేఖర్ రెడ్డి మరణానంతరం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన చెరువుతో చిరంజీవితో పాటు సభ్యులందరూ కాంగ్రెస్ పార్టీలో చేరారు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీతో సంప్రదించి చిరంజీవికు కేంద్రంలో మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కొన్ని రోజుల తర్వాత ఆ పార్టీ కనుమరు తరువాత చిరంజీవి తమ్ముడు సినీ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన పేరుతో పార్టీని స్థాపించారు పార్టీ స్థాపన సమయంలో పవన్ కళ్యాణ్ కు అంగ బలం ఆర్థిక బలం లేదు సినీ పరిశ్రమలో తాను సంపాదించిన డబ్బుతో పార్టీ కార్యకర్తలకు సహకరిస్తూ వచ్చారు. కొన్ని ఒడిదుడకుల మధ్య పార్టీ నిలదొక్కుకుంది, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అరాచకాలను ఒంటరిగా ధైర్యంగా ఎదుర్కొన్నారు, కేంద్రంలో బిజెపి నాయకులతోనూ టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడుతో సంప్రదించి మూడు పార్టీలను ఏకం చేసి జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతమందించాడు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి జై సమైక్యాంధ్ర పార్టీని స్థాపించారు ఆ పార్టీకి చెప్పులు గుర్తు ఇచ్చారు ఆ గుర్తుతో పోటీ చేసిన శాసనసభ్యులలో ఒకరు కూడా గెలవలేదు. ప్రస్తుతం ఆ పార్టీ కనుమరుగైనది, టిడిపి తర్వాత రెండవ స్థానంలో జనసేన ఉన్నది.

# చేతబడి, బాణామతి 21వ శతాబ్దంలోనూ ఉన్నాయా?

## ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ నేటి 21వ శతాబ్ద కాలంలో కూడా పలు పేర్లతో పిలువబడే, చేతబడి, బాణామతి, వామాచారం, చేల్లంగి, వంటివి ఉన్నాయా ? ఉంటే వీటిని అఘోరీలు, తాంత్రికుల ద్వారా చేస్తారా? ఉంటే వాటి లక్షణాలు ఈ విధంగా ఉంటాయా? ప్రవర్తనలో తేడా వస్తుంది ఉంటే చేతబడేనా? కడుపు బరువుగా ఉండటం నిద్రలో ఎవరో తన చుట్టూ ఉన్నట్లు ఉండి అరుస్తూ ఉన్నట్లు కలలో మురికి నీరు మలమూత్రములు వస్తూ ఉంటే చేతబడి జరిపించినట్లేనా? తలనొప్పి మరియు భారం ఒళ్ళు భారంగా ఉండటం కాళ్లు చేతులు చచ్చు బడినట్లు ఉండటం అలా ఉంటే డాక్టర్ దగ్గరికి వెళ్లి టెస్టు చేపించుకున్నప్పటికీ మీ శరీరంలో ఏమీ లేదు అని డాక్టర్ చెప్పినప్పుడు ఆ వ్యక్తికి చేతబడి కిందకు వస్తుందా ? కళ్ళు ఎర్రగా ఉండడం వింత వింతగా వ్యవహరించినప్పుడు దేహం నలతగా నీరసంగా శక్తిని కోల్పోయినట్లు ఉండటం చేతబడి కిందికి వస్తుందా ? కొంత మంది వ్యక్తులు తన శత్రువులుగా భావించిన వారిపై చేసే రాజ కంటక మరణ మోహన స్తంభన యాగాలు చేసే వింత వ్యవహారాల ఈ చేతబడులు ఈనాటి కాలంలో కూడా ఇలాంటివి ఉన్నాయా ? కొన్ని పత్రికలు ప్రసార మాధ్యమాలు చూస్తూ ఉంటే ఉన్నాయేమో అనిపిస్తుంది వీటి కి ఉదాహరణ కర్ణాటక కాంగ్రెస్ డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మీడియా సమక్షంలోనే మాపై మా సర్కారుపై వ్యతిరేకంగా అఘోరీలు, తాంత్రి కుల ద్వారా చేతబడి చేస్తున్నారన్నారు ఆయన కొన్ని దేవాలయాల సమీప దూరంలో శత్రువులను ప్రత్యర్థులను అఘోరీల ద్వారా తాంత్రికుల ద్వారా యాగం ప్రధాన లక్ష్యం శత్రువులను నిర్మూలించడం వీరు ముఖ్యంగా రాజ కంటక మరణ మోహన స్తంభన యాగాలు నిర్వహిస్తారా? అది నిజమేనా? అఘోరీలు చేతబడిలో 21 ఎర్ర మేకలు, 3 గేదెలు, 21 నల్ల గొర్రెలు,5 పందులు, చేతబడి కి బలి ఇస్తారా ఇది నిజమేనా ? ఈ ఆచారాలు పలు రాష్ట్రాలలో నిర్వహిస్తున్నారని అక్కడక్కడ కొంతమంది ప్రజానికం చెప్పుకుంటున్నారని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు. అంతేగాక ఈ చేతబడి అనేది ఉంటే ఈ కర్మను ఎవరు నిర్వహిస్తా రో ఎవడు చేసిన పాపం వారి కుటుంబాలకు తరతరాలుగా కర్మ సిద్ధాంతం వదిలిపెట్టదని ప్రకృతి సహిం చదని ఎవరు చేసిన దుష్ట ప్రయత్నాలు వారికే తిరిగి తగులుకుంటాయని ఇటువంటి వారికి పునర్జన్మ అంటూ ఉండదని వారి వారసత్వం తరతరాలుగా నశిస్తూ ఆస్తులు అంతస్తులు కరిగి రోడ్లపాలు కాక తప్పదని కర్మ సిద్ధాంతం వదలదని వారి నమ్మక వ్యవస్థకే వదిలేస్తున్నాము అని ప్రజలు నమ్ముకున్న శక్తులు వారిని రక్షిస్తూ ఉంటుందని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు.

# ఘనంగా దక్షిణామూర్తి స్తోత్రం గ్రంథావిష్కరణ

## సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ

మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం బెంగళూరు రోడ్డు స్థానిక జి.ఆర్.టి ఉన్నత పాఠశాల నందు ఆదివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు మదనపల్లె యూనిట్ అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఈనెలలో రాబోతున్న వయోవృద్ధుల వేధింపులు నివారణ దినోత్సవం రోజు నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలపైన సమీక్షించారు.అదేవిధంగా వయోవృద్ధులు ఆరోగ్య విషయాలు తీసుకోవలసిన జాగ్రత్తలపైన అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మునిగోపాల కృష్ణ,కార్యదర్శి కరుణాకర్,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,ఉపాధ్యక్షులు శకుంతలమ్మ, సలహాదారులు ప్రొఫసర్ శ్రీనివాసులు,డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,ప్రభాకర మూర్తి,ఆర్గనైజర్ కృష్ణమూర్తిలు ఈ కార్యక్రమం నిర్వహించారు.కవి,నవలా రచయిత కృష్ణమూర్తి,గ్రంథ ఆవిష్కర్త ధనలక్ష్మి,గ్రంథ సమీక్షా సిద్ధయ్య, గ్రంథ పురస్కార గ్రహీత శ్రీనివాసులు రెడ్డి,తిరుపతి రావు,ప్రొఫసర్ శ్రీనివాసులు "దక్షిణామూర్తి స్తోత్రం గ్రంథము" మునిగోపాల కృష్ణ సభాధ్యక్షులుగా




గ్రంథావిష్కరణ కార్యక్రమము నిర్వహించారు.మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించిన సీనియర్ సిటిజన్లకు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఎన్.వి.నాయుడు, రామచంద్రయ్య, నాగరాజ,జమన్న,కృష్ణకుమార్,కాంతమ్మ, ప్రభాకరమూర్తిలు పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్, రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్: మారుమూల ప్రాంతమైన తంబళ్లపల్లెలో బెంగళూరుకు చెందిన ఆక్స్ ఫర్డ్ మెడికల్ హాస్పిటల్ కాలేజ్, రీసెర్చ్ సెంటర్ యాజమాన్యం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం ప్రశంసనీయమని తంబళ్లపల్లె. సి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య, డాక్టర్ రిచర్డ్ లు కొనియాడారు. ఆదివారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణ పరిశీలించి ఈ ఆసుపత్రి ఆయుష్మాన్ భవ, ఆరోగ్యశ్రీ పథకాలు కొనసాగించడంపై అభినందించారు. ఈ వైద్య శిబిరంలో రోగులు పలు రకాల వైద్య పరీక్షలు, చికిత్సలు పొందారు. ఈ సందర్భంగా ఆక్స్ ఫర్డ్ ఆసుపత్రి వైద్య నిపుణులు పవన్ కుమార్, రవిశంకర్, సవిత, విశ్వాస్, మధేర, పల్లవి, నవీన్ డాక్టర్లు అక్షయ్, లిఖిత, నితేష్, కన్నిక, మైథిలి, రవి, నాగ ప్రియ, వైసవి, శ్వేత లు ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, ఓ బి జి, పీడియాట్రిక్, ఆప్తాల్మజి, డెంటల్, జనరల్ సర్జన్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో ఎకో టెక్నీషియన్, ఈజిసి టెక్నీషియన్‌తో పాటు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్, సిబ్బంది వైద్య సేవలు అందించారు. రోగులకు వైద్య సేవలు అందించడం తోపాటు వారికి భోజన, రవాణా వసతులు ఆస్పత్రి పిఆర్ఓ ఎన్ శంకర్ ఏర్పాటు చేశారు.

# జగన్‌రాజును కలిసిన ఎమ్మెల్యే రాముడు



రాయచోటి,మేజర్ న్యూస్: రాయచోటి శాసనసభ సభ్యులుగా ఎన్నికైన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం నాడు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. తన గెలుపునకు కృషి చేసిన జగన్ రాజు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**ముస్తాకును కలిసిన రాంప్రసాద్ రెడ్డి...**

రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ఎండి ముస్తాక్ హుస్సేన్ ను ఆదివారం నాడు %మీరా% మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిపి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాయచోటి ప్రాంత పలు సమస్యల పై ఏకాంతంగా చర్చించుకున్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజక వర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించడానికి అన్ని విధాలుగా సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముస్టాక్ హుస్సేన్ కూడా సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఏ గా విజయం సాధించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు జిల్లా లో పలు ప్రాంతాల్లో పార్టీ ఆదేశాలా మెరుకు విజయాన్ని సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముస్టాక్ హుస్సేన్ ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు, గాలివీడు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,టిడిపి నేతలు రాహుల్, రమణ రెడ్డి, వతన్ సలీం, మహేష్,ఫిరోజ్, అజీమ్, మహబూబ్ అలీ, అక్బర్,ఫయాజ్, ఆశ్రఫ్ అలీ జాకిర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే షాజహాన్ బాషా భరోసా



మదనపల్లె,మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా భరోసానిచ్చారు.ఆదివారం బెంగళూరు బస్టాండులోని పార్టీ కార్యాలయంలో అప్పుస్మా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి నేతృత్వంలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అప్పుస్మా నాయకులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా,ఈ నెల 12వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,తన ప్రమాణ స్వీకారం ముగిసిన అనంతరం మీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా అపుస్మా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామన్నారు.ఆయన తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలపడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో అప్పుస్మా నాయకులు గోల్డెన్ వ్యాలీ రమణా రెడ్డి,విద్యోదయ శ్రీనివాసులు, ఎస్.వి.ఎల్ ప్రసాద్,సాయి విద్యానికేతన్ శ్రీనివాస రావు,వివేకానంద క్రిష్ణప్ప, ఉషోదయ మనోహర్, డైమండ్ చక్రపాణి,గీతావాణి, విద్యార్ధి బాబు, జ్ఞానజ్యోతి శ్రీరాములు పాల్గొన్నారు.

# నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసిన శ్రీరామ్ చినబాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాల్లో పీలేరు ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఆదివారం ఆయన స్వగ్రామంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఆయనను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ విజయంలో కిషోర్ కుమార్ రెడ్డి క్రియాశీల పాత్ర పోషించారన్నారు.అదేవిధంగా పీలేరు నియోజకవర్గంలో చరిత్ర తిరగరాసి టిడిపి జెండా ఎగరవేశారన్నారు.ఏపీ మంత్రివర్గంలో ఆయన చోటు ఖచ్చితంగా లభిస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు.శ్రీరామ్ చినబాబుతోపాటు దొరస్వామి నాయుడు,నాదెండ్ల అరుణ్ తేజ,శివ కుమార్, ప్రణయ్, ఖాన్, పవన్,రెడ్డి కేశవ్, నాగరాజు, వెంకటేష్ టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ప్రజలు పరిసరాల పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చెట్వేలి మండలం వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ చిట్వేలే మండలంలోని గ్రామ పంచాయతీలోని ప్రజలు చిట్వేలులోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉన్నట్లయితే అక్కడ దోమలు ఎక్కువై మలేరియా డెంగ్యూ లాంటి జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి కచ్చితంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రభుత్వాలు వస్తే ఏమో చేస్తాయని ఆలోచన మనీ తన వంతుగా తన ఏం చేశాను తను ఉన్న ప్రదేశంలో నీరు నిల్వ ఉండకుండా ఉండే విధంగా చేసుకోగలిగితే దాదాపు సగం వరకు జ్వరాలకు దూరంగా ఉండవచ్చునని ఆహారాలు తీసుకునే టప్పుడు అందులో ముఖ్యంగా ఆకుకూరలు గ్రుడ్లు పాలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు ఏదైనా ఆహారం తీసుకునేటప్పుడు కచ్చితంగా చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి కచ్చితంగా వీటన్నింటినీ ఆచరించినప్పుడు మీకు మంచి జరుగుతుందని యువ పారిశ్రామికవేత్త ఎస్పిఎస్ విద్యాసంస్థ అధి నేత తెలియజేశారు.

# టిడిపి గెలవడంతో మొక్కుబడి తీర్చుకున్న షాజహాన్



పీలేరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలనను అంతం అందించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తే మొక్కుబడి తీర్చుకుంటున్నానని చిన్న గొట్టిగల్లుమండలం భాకరాపేటకు చెందిన సింగల్‌విండో మాజీ ఉపాధ్యక్షుడు టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అయినా ఎస్ షాజహాన్ ఆదివారం సాయంత్రం పీలేరు లోని మహబూబ్ సుబహాని మినారు వద్ద మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు విసిగిపోయారని. తన తండ్రి లాంటి చంద్రబాబును జైలుకు పంపి పాపం మూట కట్టుకున్నారని చంద్ర బాబు గెలిచి ముఖ్యమంత్రి అయితే మొక్కుబడి తీర్చుకుంటున్నానని గతంలో నేను అనుకున్నానని అదే మాదిరిగా చేశానని ఇదేకాక అజ్మీర్ కూడా గతంలో వెళ్లి ఖాజా గరీబ్ నమాజ్ దర్గాలో మొక్కుబడి చేసుకున్నానని త్వరలో అక్కడికి వెళ్లి తన మొక్కుబడి తీర్చుకుంటాను అని షాజహాన్ తెలిపారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



మదనపల్లె,మేజర్ న్యూస్ : కురవంక పంచాయతీ, భువనేశ్వరి నగర్ నందు వెలసిన భువనేశ్వరి ఆలయం నందు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. క్రేన్ సహాయంతో ఈ అతిపెద్ద విగ్రహాన్ని ప్రతిష్టించారు. మదనపల్లెలో భువనేశ్వరి ఆలయం అత్యంత ప్రసిద్ధి గాంచిందన్నారు. ఇక్కడ విగ్రహాలను రాతితో ఎంతో చక్కగా మలిచారన్నారు. దేశంలోని ప్రముఖులు తరచూ ఈ ఆలయానికి వచ్చి దర్శించుకుని పోతుంటారు. ఆంజనేయస్వామి విగ్రహం ఎంతో అద్భుతంగా ఉంది. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా ఈ బృహత్కార్యం జరిగింది.ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పట్టణ ప్రజలు, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించు కున్నారు.

# ఎంత విన్న తనివి తీరనిది మహాభారత గాథ



రామాపురం మేజర్ న్యూస్: ఎంత విన్నతనివి తీరనిది మహాభారత గ్రంథమని మహాభారత య జ్ఞ కమిటీ చైర్మన్ మద్ది రేవుల రమేష్ రెడ్డి స్థలదాత పట్టాభి రెడ్డి ప్రసాద్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో మహాభారత యజ్ఞాన్ని ఆదివారం కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి. స్థల దాత అయోధ్య పురం పట్టాభి రెడ్డి. ప్రసాద్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాభారత యజ్ఞం ఆదివారం నుంచి 18 రోజుల పాటు ఈ నెల 26వ తేదీ వరకు పగులుపూట తిరుపతి వాస్తవులు కౌసల్య గారి హరికథ. రాత్రిపూట పీలేరు శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలి బృందం వారిచే నాటక ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మహాభారత గ్రంధాన్ని రాయలసీమ ప్రాంతంలో 18 రోజులపాటు మహాభారత యజ్ఞంగా రోజు హరికథ పౌరాణిక నాటక ప్రదర్శనలు చేస్తూ ఇప్పటివరకు 13 పూర్తి చేసి 14 మీద మహాభారత విజ్ఞాన్ని కార్యక్రమాన్ని రామాపురంలో అన్ని వర్గాల ప్రజల అభిమానులతో యజ్ఞాన్ని నిర్వహిస్తుండడం గమనార్హం. ఈ మహాభారతం వ్యాస జననముతో హరికథ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆదివారం ఉదయం యాదశాలలో కలిసి గణపతి పూజ శ్రీకృష్ణ ద్రౌపతి సమేత పాండవులు పోతురాజు విగ్రహాలకు పలు రకాల పూజలు .జపాలు. హెూమాలు. కమిటీ సభ్యులు నిర్వహించారు.

# టిడిపి వర్గీయులపై దాడి చేసిన వారు అరెస్టు



రాయచోటి, మేజర్‌న్యూస్: రాయచోటి మండలం, యండపల్లి గ్రామ పంచాయతి, బోయపల్లిలో టిడిపి పార్టి గెలిచిన సందర్భంగా బుధవారం నాడు కార్యకర్తలు సంబరాలు చేసుకుంటూ వుండగా, వైసిపికి చెందిన వారు ఉసిరికాయల సిద్దార్థ గౌడ్ యొక్క ఇన్నోవా కారు, మరి ఒక కారు అద్దాలు పగలగొట్టి సిద్దార్థ గౌడ్, అతని అన్న శివ శంకర్, అమ్మ వెంకట లక్షుమమ్మ, సిద్దార్థ గౌడ్ డ్రైవర్ శివ పై దాడి చేసినట్లు రాయచోటి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. విచారణ లో భాగంగా నిన్నటి దినం అనగా శనివారం నాడు రాయచోటి మండలం, రాయచోటి-గాలివీడు రోడ్ లోని చిన్నరామిరెడ్డిగారి పల్లె గ్రామానికే వెళ్ళే ఆర్చి వద్ద రాయచోటి డిఎస్పీ రామచంద్ర రావు, రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర రెడ్డి ఆదేశాల మేరకు, రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్సై భక్తవత్సలం 16 మందిని అరెస్ట్ చేశారు. వారిని ఆదివారం నాడు గౌరవ కోర్ట్, రాయచోటి వారి ఎదుట హాజరు పరచడమైంది. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఆదేశించడమైంది. అరెస్ట్ కాబడిన వారిలో రాయచూరు మండలం బోయపల్లెకు చెందిన కొర్లకుంట మల్లికార్జున ఏ మల్లు, వడ్లతల లక్ష్మిరెడ్డి, కడ కుమార్, మదనపల్లి బయన్న, పాగా శివమణి ఏ పంగ నాని, గుండురు లక్ష్మి రెడ్డి, పెద్దమండెం మండలం, నక్కలవాండ్లపల్లెకు చెందిన కొర్లకుంట భాను ప్రసాద్ ఏ. భాను, దేరంగుల బయన్న ఏ.చిన్న బయన్న ఏ నల్ల బయన్న, ముసలరెడ్డిగారిపల్లె, యండపల్లి, దేరంగుల బయన్న ఏ పెద్ద బయన్న ఏ యర్ర బయన్న, ముసలరెడ్డిగారిపల్లె,యండపల్లి, దేరంగుల బాలరాజు, ముసలరెడ్డి గారిపల్లె,యండపల్లి, యండపల్లి మహేష్ రెడ్డి ఏ రవిస్ కేఫ్ మహేష్ రెడ్డి, ఎన్జీఓ కాలని, రాయచోటి టౌన్, పెదివీటి రమణయ్య ఎగువ హరిజనవాడ, గండి రమణయ్య ఏ చిన్న, ఎగువ హరిజనవాడ, యండపల్లి లోకేశ్వర రెడ్డి ఏ నాని, యండపల్లి గ్రామం బోయపల్లె, గొడ్డ ఎలగ దుగ్గలప్ప, యండపల్లి గ్రామం బోయపల్లె, తిప్పన బాలంజనేయులు, యండపల్లి గ్రామం బోయప ల్లెకు చెందినవారు ఉన్నారు.

## మాలలకు అండగా జై భీమ్ మాల మహాసేన

### అంబేద్కర్ సేవా రత్న అవార్డు రావడంతో బాధ్యత పెరిగింది



కడప సిటి, మేజర్‌న్యూస్: సహారా చారిటబుల్ ట్రస్ట్ న్యూఢిల్లీ వారు జై భీమ్ మాల మహాసేన కు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవారత్న అవార్డు ను ప్రధానం చేసిన సందర్భంగా స్థానిక మసాపేట లోని జై భీమ్ మాల మహాసేన కార్యాలయం లో ఆ సేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి చైతల్య ఆధ్వర్యంలో మాలల ఐక్యత సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జై భీమ్ మాల మహాసేన ద్వారా మాలలందరిని ఒకతాటిపైకి తెచ్చి మాలల అభివృద్ధికి ఐక్యత కొరకు కృషి చేస్తామని చెప్పారు ఇకముందు కూడా మాల లకు ఏ సమస్య వచ్చినా జై భీమ్ మాల మహాసేన తోడుగా ఉంటుందని చెప్పారు మాలాలంతా ఐక్యత కలిగి ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ఫలాలు పొందుకోవాలని కోరారు సూచించారు సేవా రత్న అవార్డు రావడం తో తమ పై బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు మాల వాడల సందర్శన కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి వాడను సందర్శించి ఇంటి ఇంటికి అంబేద్కర్ ను తీసుకుని వెళ్తామని చెప్పారు రాజ్యాంగ విలువలను తెలియ జేసి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని చెప్పారు గ్రామాల్లో మహిళలు, యువకులకు ఆటల పోటీలు , ముగ్గుల పోటీలు నిర్వహించి అవగాహన కల్పించేందుకు కమిటీ సభ్యుల సూచనలు, సలహాలతో మాల మహా సేనను విస్తృత పరుస్తామని చెప్పారు ఈ కార్యక్రమం లో జై భీమ్ మాల మహాసేన సలహాదారులు కొమ్మాలపాటి దివాకర్, సభ్యులు శ్యాంసున్, ఉదయ్, వసంత్, రాజమణి, శేఖర్, జార్జి, అయ్యా వారయ్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

### 108 టెంకాయ కొట్టిన టీడీపీ నేతలు



సిద్ధవటం మేజర్ న్యూస్ : రాష్ట్రమంతా ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు వారు మాట్లాడుతూ భాకరాపేట గ్రామ దేవత గంగమ్మ తల్లికి ఆదివారం ఉదయం ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో భాకరాపేట గ్రామానికి చెందిన కాడే రెడ్డయ్య నాయుడు ముక్కుబడిగా గ్రామదేవత గంగమ్మ తల్లికి 108 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు స్థానిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్రమంతా ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించిందని వారన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు మార్పు కోరుకున్నారని వైసీపీ అరాచక పాలన పతనం అయిందని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన కూటమి మేనిఫెస్టో లో సూపర్ సిక్స్ పథకాలు ప్రజల మనసు దోచుకున్నాయని ప్రజలు కూటమికి బ్రహ్మరథం పట్టారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు మంచి ప్రజా పరిపాలన కావాలని చంద్రబాబు నాయుడిని ఎన్నుకోవడంపై వారు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, పెద్దపల్లి గ్రామ సర్పంచి ప్రతినిధి తూర్రా ప్రతాప్ నాయుడు , టిడిపి నేత కాడే చెంచయ్య నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, రవిశంకర్ గౌడ్, నట్టా శేఖర్, గిరియం నరసింహులు, ఓబులేసు, శివ, సుబ్బరాయుడు, వెంకట్రామయ్య, తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి ఎన్.సి. పుల్లా రెడ్డి



కమలాపురం,మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఓటమి చెందడంతో నామినేటడ్ పదవులకు రాజీనామా చేస్తున్నారు.ఈ సందర్భంగా కమలాపురం మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి ఎన్.సి. పుల్లా రెడ్డి రాజీనామా చేసారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి రావటంతో నైతిక బాధ్యత వహిస్తు పదవికి రాజీనామా చేసారు.

## చెన్నూరులో హిందూ సామ్రాజ్య పట్టాభిషేక దినోత్సవం సందర్బంగా ర్యాలీ



చెన్నూరు మేజర్ న్యూస్ : హిందూ సామ్రాజ్య పట్టాభిషేక దినోత్సవం సందర్భంగా చెన్నూరులో అర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్ఎస్ఎస్ సభ్యులు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రతి సంవత్సరం జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి నాడు ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం జరుపుతారని తెలిపారు. ఛత్రపతి శివాజీ హిందూధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యు డుగా పేరుగాంచారన్నారు. హైందవ సమాజం పునరుజ్జీవనానికి ఛత్రపతి శివాజీ చేసిన కృషి చరిత్రలో మరువలేనిదన్నారు.చెన్నూరులోని పార్కులో గత 45 సంవత్సరాలుగా అర్ఎస్ఎస్ శాఖ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ శాఖకు రోజు వస్తున్న స్వయం సేవి సేవికులతో పద సంచలనం చేస్తూ దండ నీయుద్ధతో ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రెడ్డయ్య రెడ్డి, సుబ్రహ్మణ్యం, దండా వెంకటసుబ్బయ్య, రాజేశ్వర్ రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం పాల్పడ్డ ప్రేమ జంట మృతి





ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని దేవల చెరువుకు చెందిన నరేంద్ర (24) వేపూరి కోట గ్రామానికి చెందిన రాణి (18)ఈ నెల 7న బత్తలాపురం అడవికి వెళ్లి పురుగుమందు తాగి ఆత్మహత్యా యత్నం పాల్పడ్డ ప్రేమ జంట తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు.ఈ మేరకు పెద్దతిప్పసముద్రం ఎస్సై రవీంద్ర కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారం సంబరాలు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె క్రాస్ రోడ్‌లో ఆదివారం బిజెపి, టిడిపి, జనసేన నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.బిజెపి సీనియర్ నాయకుడు మగ్గాలు లక్ష్మయ్య, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు సూపర్ సక్సెస్ కావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో రాష్ట్రం రావణ కాష్టంగా మారి రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చాడని ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా సైతం లేకుండా చేసి బుద్ధి చెప్పారని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుతో రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్బయ్య, రాఘవరెడ్డి, కృష్ణమూర్తి, రఘునాథ్ రెడ్డి, అప్పిరెడ్డి, రాజారెడ్డి, టిడిపి నాయకులు శశి కుమార్ రెడ్డి, సాంబశివారెడ్డి, శివ కుమార్ నాయుడు, రామచంద్ర, కన్నె మడుగు సురేంద్ర, వడ్డీ పల్లె రెడ్డప్ప, మ్యూజికల్ శివ, పీర్లమాబు, మధుసూదన్, జనసేన నాయకులు మురళి మండలంలోని బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బా రెడ్డి




కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: నగరంలోని చిలకల బావి దగ్గర వున్న హెూచిమెన్ భవన్ లో ఆదివారం ఏఐటీయూసీ ఆఫీస్ లో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు బి.రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈనెల 12న ఆంధ్రప్రదేశ్ కొత్త ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధ రించాలని. వారు కొత్త ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 2013లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వివిధ పథకాలు అమలులో ఉన్నా యన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నవరత్నాల పేరుతో అవన్నీ తొలగించేసి కార్మికులను మోసం చేశాడన్నారు. ఇసుక పాలసీ అంటూ ఇసుక వ్యాపారం మొదలుపెట్టి ఇసుక కొరత సృష్టించాడన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఆకలి చావులకు, అప్పు లకు కారకుడయ్యారన్నారు. ఈ సమావేశంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న, జిల్లా ఆఫీస్ బేరర్స్ నాగేశ్వరరావు , రామాంజనేయులు, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న షాజహాన్ బాషా

101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని నీరుగట్టువారి పల్లెలో వెలసిన తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం శ్రీచౌడేశ్వరి దేవిని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదివారం దర్శించుకున్నారు.ఇందులో భాగంగా 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కులు చెల్లించుకున్నారు.ముందుగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు రామచంద్ర,కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలను అంద జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో,తొగటవీర క్షత్రియుల సహకారంతో తాను ఎమ్మెల్యేగా విజయం సాధించడం జరిగిందన్నారు. నీరుగట్టువారి పల్లితో తనది విడదీయ రాని అనుబంధమని,చౌడేశ్వరి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యా సాగర్, మోడెం సిద్ధప్ప, రామిశెట్టి నీలకంఠ, ఎస్.ఏ.మస్తాన్, నాగూర్ వలి, షంషీర్, ముసలికుంట నాగయ్య,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డెప్ప, కొడవలి శివప్రసాద్, కమలామర్రి కృష్ణ,రామ్మూర్తి నాయుడు, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), జి.వి.నాయుడు, బాలమాలి శేఖర్, జయచంద్ర,రాగినేని రఘుపతి, నాయుడు పొదల నరసింహులు, మేకల విజయ్ మోహన్, పూలకుంట్ల హరిబాబు, పవన్ కుమార్, వేమయ్య పాల్గొన్నారు.

# రగ్బీ పోటీలకు నేడు క్రీడాకారుల ఎంపిక

కడప స్పోర్ట్స్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15న బాపట్ల లో జరగనున్న రగ్బీ పోటీలకు నేడు సోమ వారం పురుషులు, మహిళల జిల్లా జట్లను ఎంపిక చేస్తు న్నట్లు రగ్బీ అసోసి యేషన్ వైస్ పెసిడెంట్ ధన నారాయణ తెలిపారు. స్థానిక ఉర్దూ మున్సిపల్ హై స్కూల్ నందు సోమవారం ఉదయం 7 గంటల నుండి 10 గంటలకు జరుగు ఎంపికకు క్రీడాకారులు ఆధార్ కార్డుతో హాజరుకావాలని తెలిపారు 1998 నుండి 2008 మధ్య కాలం లో జన్మించిన వారై ఉండాలని అన్నారు వివరాలకు 8297059998 నెంబరు ద్వారా సంప్రదించాలని కోరారు

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ భారత ప్రధానిగా నరేంద్ర మోదీ ఆది వారం సాయంత్రం మూడవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గం ఎమ్మెల్యే. సి ఆదినారాయణ రెడ్డి జమ్మల మడుగు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ సి. భూపేష్ సుబ్బరామిరెడ్డి ,ఎపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీ సి.గోవర్ధన్ రెడ్డి ఎపి బీజేవైఎం ఉపా ధ్యక్షుడు డా.ఎసి. రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు నియో జకవర్గం బిజెపి కన్వీనర్ కొండయ్య భారతీయ జనతా పార్టీ నాయ కులు జమ్మలమడుగు కార్యాలయం నందు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చిత్ర పటా నికి పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో జమ్మల మడుగు మం డల అధ్యక్షుడు ఓబుళరెడ్డి రెడ్డి మైలవరం మండల అధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్ ఎర్రగుంట్ల మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మేకల ఆంజనేయులు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మల్లీశ్వరి పాలూరు మల్లికా కిసాన్ మోర్చా జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ కన్నె నూరు కౌన్సిలర్ శివ, పాలూరు చంద్ర శేఖర్ రెడ్డి పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శేషారెడ్డిపల్లె సర్పంచ్ గురు శేఖర్ రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు గుడిమి చెరువు సురేష్ పెద్దద్దండులూరు రమేష్ రెడ్డి, దేవగుడి చెన్నూరు సుబ్బరామిరెడ్డి సంజీవరెడ్డి, జమ్మలమడుగు తాలూకా నాయకులు పార్టీ కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొనడం జరిగింది.

# నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో రామోజీ చిత్రపటానికి నివాళి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ దాదాపు ఐదు దశాబ్దాలుగా పత్రికా రంగంలో, ప్రసార మాధ్యమాల ద్వారా తెలుగు ప్రజలనే కాకుండా ప్రపంచ వ్యాప్త ప్రజలను చైతన్య వంతుల్ని చేసి తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదు ర్కొని పలురకాల వ్యాపార వాణిజ్యరంగాల్లో తనదైన బాణీతో అందరి మన్ననలు పొందిన మీడియా మొఘల్ రామోజీరావు ఇకలేరు అన్న వార్త యావత్ ప్రపంచాన్ని శోకసంద్రంలో ముంచివేసి, మూగబోయిన మీడియా గొంతుకు స్థానిక నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం రామోజీ రావు చిత్ర పటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నందమూరి యువసేవా సమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్‌బాష, కడప పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎమ్.మల్లికార్జున, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, కడప పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, నందమూరి యువసేవా సమితి కార్య దర్శులు డా.మచ్చా నాగభూషణం(అఖండ), ఎస్.సురేష్ కుమార్, సిజె.సమర, దయాసాగర్ పాల్గొనడం జరిగింది.

# నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఫర్వీన్ తాజ్



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధా న కార్యదర్శి, పీలేరు నియోజక వర్గం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం. ఫర్వీన్ తాజ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించి చరిత్ర తిరగరాశారన్నారు. 2024 శాసనసభ ఎన్నికల్లో పార్టీ విజయంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. చంద్రబాబు నాయుడు మంత్రి మండలిలో ఆయనకు మంత్రి పదవి దక్కాలని ఆకాంక్షించారు. నానబాల ప్రసాద్, సిద్ధా బాస్కర్ నాయుడు, సీతాపతి రెడ్డి ఆమెతోపాటు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

# రామోజీరావు చిత్రపటానికి నివాళులు




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసింది. స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ రామోజిరావు చిత్ర పటానికి పూలమాల వేసి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర యోధుడుగా రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి ఎన్నో సేవలు అందించారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన రామోజీ తెలుగు ప్రజల ఆస్తి. ఆయన మరణం తెలుగు ప్రజలకే కాదు....దేశానికి కూడా తీరని లోటు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేల మందికి ఉపాధి కల్పించారు. మీడియా రంగం లో రామోజీ ప్రత్యేకమైన శకం. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి, ఎక్కడా తలవంచకుండా రామోజీరావు విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం. దశాబ్దాల తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం రామోజీరావు పని చేశారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరం, ఆయన ఇక లేరు అనే విష యాన్ని జీర్ణించుకోలేకపోతున్నా, రామోజీ అస్తమయంపై వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బి.సీ నాయకులు వెంకట కృష్ణ యాదవ్, జనసేన పార్టీ నాయకులు బాలభాస్కర్ రెడ్డి, బి.సీ నాయకులు మాడి శెట్టి ప్రతాప్, జన సేన పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, చిలకల గోవిందు, సంజీవ, రాము, వెంకట కృష్ణ, పంజా గాల రాంబాబు సంతాపం తెలిపారు

# కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దు

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు చర్యలు ఎవరు చేయకూడదని చెప్పారని , కేవలం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో దేశం లో ఎన్డీఏ కూటమి, ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, బిజెపి, జనసేన, కలయిక వల్ల, వైసీపీ తన క్యాడర్ నిలబెట్టుకోవటానికి కూడా కష్టతరంగా ఉంటుందని స్థానిక టిడిపి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో శాసనసభ్యులు నంద్యాల వరద రాజులరెడ్డి మాట్లాడుతూ, చరిత్రలో ఏ పార్టీ కూడా వైసీపీలాగా దుర్భర ఓటమిని చవి చూడరాని, 2019 ఎన్నికలలో వైసిపి 151సీట్లు,టిడిపి 23 ఎమ్మెల్యే సీట్లు సాధించి ప్రతిపక్షంలో నిలిచిం దన్నారు. నేడు వైసీపీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా కూడా కోల్పోవలసి వచ్చింది అని అన్నారు. తమ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు, ఎక్కడ కూడా వైసీపీ నాయకులు కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని ఆదేశించారని, రానున్న ఐదు సంవత్సరాలలో ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూ అటు రాష్ట్రాన్ని ఇటు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తామని, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ ప్రజా సంక్షేమ పాలనను అందిస్తామని స్పష్టం అయన చేశారు. ప్రజలు ఏ కష్టం వచ్చినా, తమకు జరిగిన అన్యా యాలపై తనను నేరుగా సంప్రదించవచ్చునని, నియోజకవర్గ అభివృద్ధి కొరకు అందరి సూచనలు సలహాలను తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ సంద ర్భంగా టిడిపి శ్రేణులు ఆశించిన దానికన్నా అత్యధిక మెజారిటీని అందిం చిన నియోజకవర్గ ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పటికి వారికి రుణపడి ఉంటానని, సమయం సందర్భాన్ని బట్టి తగు చర్యలు తీసుకుని అంచలంచెలుగా అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయ నున్నట్లు తెలిపారు. సమావేశం లో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి, కౌన్సిలర్ మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తపై వైసిపి అల్లరి మూకలు దాడి





ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలం, బురకాయల కోటలో శనివారం రాత్రి టిడిపి కార్యకర్తపై వైసిపి అల్లరి మూకలు దాడి.. పోలీసులు, స్థానికుల కథనం మేరకు బురకాయలకోటకు చెందిన టీడీపీ నాయకులు ఆదివారం ప్రధాన మంత్రిగా 3వ సారి నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం సందర్భంగా సంబరాలు జరుపుకునేందుకు చర్చించుకుం టున్నారు. అయితే ఈ నేపథ్యంలో బురకాయలకోటకు చెందిన కె.పి ఖాజావలి(సూర్య విలేకరి కాదు)అతని అనుచరులతో కలిసి మద్యం సేవించి నానా హంగామా సృష్టించారు. వారిని ప్రశ్నించిన కొందరిని నానా దుర్భాషలాడి కర్రలు, ఇనుప రాడ్లుతో విచాక్షణ రహితంగా తీవ్రంగా గాయపడిచారు. రహ దారిపై వాహనా లకు అడ్డంగా నిలబడిన వీరంగం సృష్టించినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని,దీనిపై అడగడానికి వెళ్లిన టీడీపీ కార్యకర్త సాల్వ వెంకటేష్ రాజుపై అల్లరి మూకలు విచారక్షణ రహి తంగా దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో వెంకటేష్ రాజు తలపగిలి రక్తస్రావం కావడం జరిగిందని, వెంటనే వెంకటేష్ రాజును స్థాని కులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న ములకలచెరువు ఎస్ఐ తిప్పేస్వామి బురకాయలకోటకు చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు. రామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు కె.వి.ఖాజావలి, భరత్, భానులపై కేసు నమో దు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. ప్రజలు గొడవులకు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ రౌడీ మూకల దాడిలో గాయపడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటేష్ రాజును తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున, ములకలచెరువు మండలం కన్వీనర్ పాలగిరి సిద్ధ, నాయకులు మౌలా, రామకృష్ణంరాజు,గాండ్ల రెడ్డెప్పమదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.

## విచక్షణరహితంగా చెట్లు నరకడం పర్యావరణానికి ముప్పు

### అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావు



మదనపల్లె,మేజర్ న్యూస్ : చెట్లను విరివిగా నాటి తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం గొల్లపూడి తిరుపతి రావు మాట్లాడుతూ ఈ ఏడాది వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని పెరుగుతున్న ఎండల తీవ్రత కలవరానికి గురిచేయడంతో పాటు అటు ప్రజలు,ఇటు మూగజీవాలు ఎండబారిన పడి వడదెబ్బతో ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పేదల ఊటీగా పేరుగాంచిన మన మదనపల్లె పట్టణంలో ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఎండలు,గతంలో ఎన్నడు లేనివిధంగా ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరిందన్నారు.చెట్లను విచ్చలవిడిగా నరకడం మరియు ప్రతి సంవత్సరం కొండలకు నిప్పు పెట్టడమే దీనికి ప్రధాన కారణంగా పేర్కొనవచ్చునన్నారు.ప్రస్తుతం పట్టణంలో పలు ప్రాంతాలలో ముందుగా చెట్ల కొమ్మలు నరికి తదనంతరం మొదళ్లతో సహా చెట్లను పూర్తిగా తొలగిస్తున్నారు.చెట్ల నరికివేత ఇలాగే కొనసాగితే ప్రస్తుతమున్న ఎండల తీవ్రత మరింతగా పెరిగి 45 డిగ్రీల నుండి 49 డిగ్రీల వరకు,55 డిగ్రీల నుండి 60 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత పెరగడానికి ఎక్కువ సమయం పట్టదని,56 డిగ్రీల వద్ద మానవ మనుగడకు ప్రమాదకరమన్నారు.జలాశయాలన్నీ పూర్తిగా ఎండిపోతు న్నాయని, భూగర్భంలో కాస్తో కూస్తో ఉన్న జలం పూర్తిగా ఆవిరైపోతుందన్నారు. కావున జరగబోయే పరిణామాలని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు చెట్లు నాటినా ఒక చెట్టు ఎదగడానికి 5 నుండి 7 సంవత్సరాలు పడుతుందన్నారు.ఒకటి రెండు నెలలో వర్షాకాలం రాబోతున్న దృష్ట్యా ప్రతి ఒకరు కనీసం రెండు చెట్లు నాటి,వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు.ప్రభుత్వంపై అధారపడకుండా ఈ కార్యక్రమం ప్రారంభించి మానవుని మనుగడను,మూగ జీవులను కాపాడుకోవాలన్నారు.అనవసరంగా, అనుమతి లేకుండా చెట్ల కొమ్మలు,చెట్లు నరుకుతున్న వారిపై అటవీశాఖ వారు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రోడ్డుపై విరిగిపడ్డ చెట్టు కొమ్మలను తొలగించిన సానుగారి విశ్వనాథ్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ దగ్గర నుండి మరి చెట్టు వరకు గత మూడు రోజుల క్రితం లో వర్షానికి ఎంత చెట్టు కొమ్మలై విరగబడి విద్యుత్ తీగల దిగిపోవడంతో ఆ లైన్లో నివాసమున్న ప్రజలకు కనీసం తాగునీరు కూడా లేకుండా నానా అవస్థలు పడుతుంటే ఈ అధికారులు కానీ ముందుకు వచ్చి విద్యుత్ సక్రమంగా చేయక పోవడంతో ఈ విషయం తెలుసుకున్న సాని గారి సుబ్బారెడ్డి కుమారుడు విశ్వనాథ్‌రెడ్డి విషయం తెలుసుకున్న వెంటనే ముందుకు వచ్చి విద్యుత్ తీగల పైన ఉన్న చెట్లను సొంత ఖర్చులతో తొలగించి విద్యుత్ సరఫరా చేయించడం జరిగింది. కార్యక్రమంలో జబ్బిరెడ్డి మధుసూదన్ రెడ్డి కుమా రుడు వీధిలోనే ప్రింట్ యజమానులు పాల్గొన్నారు

## వేమన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: యోగివేమన,ఆర్కె టెక్చర్ విశ్వవిద్యాలయాల్లో గత 5 సంవత్సరాల్లో అనేక అక్రమాలు జరిగాయని వాటి పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంక న్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .నగరంలోని పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైవీయూ జరిగిన అవినీతి, అక్రమాల పై చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే అదే ప్రదేశంలో యదావిధిగా వేమన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ పిడియస్ యు జిల్లా శ్రీనాథ్యాదవ్,పిడియస్ యు నగర నాయకులు మనోజ్, వైష్ణవ్, రాహుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

## రామోజీరావుకు ఘన నివాళి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలోని సిసిఆర్ కాంప్లెక్స్ నందు అక్షర యోధుడు రామోజీరావుకు ఎంపీటీసీ కల్వకూరి రమణ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కలవకూరి రమణ, చెరుకూరి చెన్నరాయుడు, కలవకూరి నడిపి వెంకటసుబ్బయ్య, కలవ కూరి రమేష్, పాపయ్య, సుబ్బయ్య, కేశవ, నాయబ్, శ్యాంబాబు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండెం మండలంలోని మల్లూరు అవే రోడ్డుపై శ్రీరాంనగర్ రాయచోటి మదనపల్లి అవే దగ్గర ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలై నట్లు పోలీసులు తెలిపారు. వివరాలకు వెళితే పెదమండ మండలం కలిచర్ల గ్రామ పంచా యతీకి చెందిన ఎర్రగడ్డ వాండ్ల పల్లెకు చెందిన చల్లపల్లి గంగు లయ్య, మరదలు చల్లపల్లి నాగరత్నమ్మ, నాగరత్నమ్మ మనవరాలు తను ఎనిమిది సంవత్సరాల అమ్మాయి ఏపీ 39 హెచ్ ఏ 95 38 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై మల్లూరు నుండి కంచర్ల వైపు వెళుతుండగా రాయచోటి నుంచి బెంగళూరు వెళుతున్న కే ఏ 03%వ్%2315 నెంబరు గల కారు వెనుక వైపు నుండి ఢీకొనడంతో ముగ్గురికి పోలీసులు తెలిపారు స్థానికులు సహాయంతో 108 ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి నాగరత్నమ్మను తిరుపతి ఆసుపత్రికి పంపించి నాగరత్నమ్మ భర్త అయినా రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

### ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా అష్రూఫ్ అలీ 40 మంది విద్యార్థులకు విద్యార్థి విద్యార్థినులకు వ్యాసరచనలు పై పోటీలు నిర్వహించి మొదట రెండవ మూడవ బహుమతులు విద్యార్థులకు అందజేయ దంతో పాటు విద్యార్థులందరికీ పెన్సిల్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సంద ర్భం గా అష్రూఫ్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకములతో పాటు పత్రికలను చదువుతూ ఉంటారని గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు